నేటి బాలలే రేపటి పౌరులు

ఘనంగా బాలల దినోత్సవం

భారత మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం జోన్ వ్యాప్తంగా బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పిల్లలంటే ఎంతగానో ఇష్టపడే వ్యక్తి చాచా నెహ్రూ అని అన్నారు. అందుకే ఆయన జయంతిని చిల్డ్రన్స్ డేగా నిర్వహించుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

– ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం


అంబేద్కర్ కళాశాలలో జరిగిన నెహ్రూ జయంతి వేడుకల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు




విచిత్ర వేషధారణలో డీడీవీటీఆర్‌సీ మానసిక వికలాంగ చిన్నారులు


బహుమతులు అందజేస్తున్న దృశ్యం


నారాయణగూడలోని నారాయణ స్కూల్‌లో..


బహుమతులు అందజేస్తున్న దృశ్యం


పిల్లలకు నోట్‌బుక్స్, పౌష్టికాహారం అందజేస్తున్న హిపో్స పద్మాకమలాకర్

నేడు డయల్ యువర్ డీఎం

కాచిగూడ: ఆర్టీసీ బస్సు ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా ఆర్టీసీ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీన శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కాచిగూడ డీఎం టి.రఘు (ఫోన్ నం.99592 26130), బర్కత్‌పుర డీఎం ఆర్.మంజుల (ఫోన్ నం.90004 06069), ముషీరాబాద్ డీఎం టి.కిషన్‌రావు (ఫోన్ నం.99592 26418) తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలు పైన పేర్కొన్న నంబర్లలో తెలపాలని కోరారు.

నేడు న్యూ రామాలయంలో 'జ్వాలా తోరణం'

నల్లకుంట: న్యూనల్లకుంటలోని శ్రీసీతారామాంజనేయ సరస్వతి దేవాలయం (న్యూ రామాలయం) ప్రాంగణంలోని పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి అభిషేకం కావించి హారతులు ఇచ్చారు. అలాగే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఏక రుద్రాభిషేకం, మాస దీపం కావించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం(నేడు) ఉదయం మహా శివుడికి నెయ్యితో అభిషేకం ఉంటుందని ఆలయ ఈవో కె. జయంతి తెలిపారు. అలాగే సాయంత్రం ఆలయ ప్రాంగణంలో 'జ్వాలా తోరణం'ఉంటుందన్నారు. అభిషేకం, ప్రత్యేక పూజలు, జ్వాలా తోరణంలో పాల్గొనాలనుకునే భక్తులు ఆలయ పూజారి, ఆలయ గుమస్తాను సంప్రదించాలని కోరారు.

రామరాజు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

నల్లకుంట: తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి(టీబీఎస్ఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ జల సాధన సమితి మాజీ సలహాదారుడు దివంగత రామరాజు విద్యాసాగర్‌రావు జయంతిని గురువారం నల్లకుంటలోని సమితి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు అక్కడ ఏర్పాటు చేసిన రామరాజు విద్యాసాగర్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు అవసరాలకు అనుగుణంగానీళ్లు, నిధులు అందించేందుకై తన చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప జల సాధకుడు రామరాజు అని కొనియాడారు. అతని సేవలకు గుర్తుగా ట్యాంక్ బండ్‌పై ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎస్ ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, దేశ్‌ముఖ్ రమాకుమార్, కోశాధికారి మంత్రి సునిల్, అవ్వ లక్ష్మి నరసింహారావు, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అశోక్‌కుమార్, బ్రాహ్మణ సంఘం నాయకుడు దేశ్‌ముఖ్ కోటగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

25న రవీంద్రభారతిలో బీసీల సమరభేరి

కాచిగూడ: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన రవీంద్రభారతిలో బీసీల సమరభేరి నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తంగెళ్లముడి నంద గోపాల్ తెలిపారు. గురువారం బీసీ నేతలు రాజు, సంతోష్‌లతో కలిసి ఆయన కాచిగూడలో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేసే విధంగా వారిలో చైతన్యం తీసుకురానున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీసీలు పోటీ చేసే విధంగా బీసీ సంక్షేమ సంఘం కృషి చేస్తుందన్నారు. బీసీల సమరభేరి సభకు తెలంగాణ వ్యాప్తంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందగోపాల్

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


సుందరయ్య పార్కులో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సుచరితరెడ్డి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి కోరారు. గురువారం సుందరయ్య పార్కులో జీజీ చారిటీ 9స్టార్ హెల్త్ కేర్ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సుచరితరెడ్డి మాట్లాడుతూ... రోజు రోజుకు షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్నారని అన్నారు. డయాబెటిస్ అనేది స్వీయ నియంత్రణపై ఆధారపడి ఉందన్నారు. ఆహార నియామాలు పాటిస్తే సరిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పార్కు అధ్యక్షుడు వివేక్, హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం, ప్రధాన కార్యదర్శి పీవీ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి

ముషీరాబాద్: తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మార్క్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు నామాల ఆజాద్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్షతో బాసర ట్రిపుల్ ఐటీ లాంటి విద్యాలయాల్లో గురుకుల, సంక్షేమ వసతి గృహాల్లో సీటు సంపాదిస్తున్నారని అన్నారు. రెండేళ్ల నుంచి బాసర ట్రిపుల్ ఐటీతో పాటు రాష్ట్రంలోని వివిధ వసతి గృహాలలో వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు అనేక అనుమానాలకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరపకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహ్మారావు, భాస్కర్, నరేందర్, సహాయ కార్యదర్శి కంపాంటి పృథ్వీ తదితరులున్నారు.


మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు నామాల ఆజాద్

రైల్లో నగదు బ్యాగు చోరీ

కాచిగూడ: రైల్లో ప్రయాణికురాలి నగదు బ్యాగు చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... పాతబస్తీకి చెందిన మెహర్ భాను జహీ అనే వృద్ధురాలు బుధవారం లాల్‌ఘర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సూరత్ నుంచి కాచిగూడకు రైలులో వస్తోంది. రైలు బాసర రైల్వేస్టేషన్ వద్దకు రాగానే బ్యాగు చూసుకోగా రూ.10వేల నగదు, సెల్‌ఫోన్ ఉన్న చేతి బ్యాగు కనబడలేదు. గురువారం బాధితురాలు కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

కల్తీ మినరల్ వాటర్ ప్లాంట్ సీజ్



కాచిగూడ: నిబంధనలకు విరుద్ధంగా వివిధ ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ, కల్తీ మినరల్ వాటర్‌ను తయారు చేస్తున్న ప్లాంటును ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ సర్కిల్–16 ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. నింబోలిఅడ్డ హరాస్‌పెంటలో షేక్ ఉమర్ అనే వ్యక్తి బిస్లరీ, నేచర్ ప్యూర్, కెన్లీ తదితర బ్రాండ్ల పేరుతో మినరల్ వాటర్‌ను తయారు చేసి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారిణి స్వాతి ప్లాంట్‌ను సీజ్ చేసి వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు, ఓపెన్ బార్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు నకిలీ బ్రాండ్లతో తయారు చేసిన వాటర్ బాటిల్స్‌ను సరఫరా చేస్తున్నాడు. గురువారం ప్లాంట్‌ను అధికారులు సీజ్ చేశారు.

దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగింత

కాచిగూడ: దొంగతనానికి యత్నించిన ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకుని కాచిగూడ పోలీసులకు అప్పగించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిలక్‌నగర్ లోని విశిష్ట హైట్స్ అపార్ట్‌మెంట్‌లో పైపులను కట్ చేస్తుండగా స్థానికులు గమనించి అతడి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతను రెండు చేతులను బ్లేడుతో కోసుకున్నాడని.. ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నామని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకం


సమావేశంలో పాల్గొన్న దయానంద్, నర్మెట్ట మల్లేశ్, మన్నె శ్రీధర్

చిక్కడపల్లి: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకమని మాల కులాల యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు మాస్టార్ దయానంద్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే సభకు మద్దతుగా గురువారం మాల మహానాడు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్మెట్ట మల్లేశ్ ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌నగర్‌లో సమావేశం నిర్వహించారు. నర్మెట్ట మల్లేశ్ మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని రక్షించే సంస్థలే రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం బాధాకరమని అన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమేవేశంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు మన్నె శ్రీధర్, బాల్వంత్ రావు, ప్రవీణ్, దళిత, హక్కు పోరాట సమితి ఫౌండర్ అధ్యక్షుడు భోనగిరి మంగ, డి.లలిత, పద్మారావు, ఆనంద్‌రావు, ప్రవీణ్, నరేశ్, రాజేందర్, వెంకటేశ్వర్, ఎస్.కృష్ణ, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణమఠం సేవలు అభినందనీయం

కవాడిగూడ: రామకృష్ణ మఠం అందిస్తున్న సేవలు అభినందనీయమని వీటిని మరింత విస్తరించాలని హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రప్రదేశ్ పెన్షన్‌దారుల సంఘం ప్రధాన కార్యదర్శి టీఎంటీ బుచ్చిరాజు పేర్కొన్నారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణ మఠంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకోని హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రప్రదేశ్ పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు టీవీ సుందరం, ప్రభాకర్‌రావు, శ్రీనివాసులు, మధుసూదన్‌రావు, ప్రసాద్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులను అందజేస్తున్న బుచ్చిరాజు, రామకృష్ణ మఠం నిర్వాహకులు

కల్యాణంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దంపతులు



కోటి దీపోత్సవం వేదిక.. లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వేడుక

కవాడిగూడ: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని భక్తిటీవీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గురువారం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులతో వేంకటేశ్వరస్వామికి కోటి పుష్పార్చన చేశారు. అర్ధనారీశ్వర అలంకారంలో ఉజ్జయిని మహాంకాళికి భస్మ హారతి ఇచ్చారు. తిరుపతి శ్రీలలితాపీఠం శ్రీస్వరూపానందగిరి స్వామి, బర్దీపూర్ శ్రీ అవదూత గిరి మహారాజ్ భక్తులకు ఆశీర్వచనం అందించారు. మంగళంపల్లి వేణుగోపాల్ శర్మ ప్రవచనాలు వినిపించారు.



బతుకమ్మకుంట సుందరీకరణ నిర్ణయం హర్షణీయం

కాచిగూడ: బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటను పునర్ నిర్మించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడం హర్షణీయమని కాంగ్రెస్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ మామిడాల రాజ్‌కిరణ్ అన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటలో పర్యటించి రెండు నెలల్లో పనులను చేపట్టి బతుకమ్మకుంట సుందరీకరణ పనులు చేపడతామని హామీ ఇవ్వడం హర్షణీయమని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 40 ఏళ్లుగా కబ్జాలకు గురైన బతుకమ్మకుంట పైన కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు రాజీలేని పోరాటం చేశారని తెలిపారు. వాకింగ్ ట్రాక్, ఉద్యానవనం, ఆటస్థలం, జిమ్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వీహెచ్ ప్రభుత్వానికి సూచనలు చేయడం అభినందనీయమని అన్నారు.

అలరించిన సినీ సంగీతోత్సవం

చిక్కడపల్లి: అర్చన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయని సుశీల జన్మదినం సందర్భంగా సుశీల, ఘంటసాల 'సినీ సంగీతోత్సవం'జరిగింది. త్యాగరాయ గానసభలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయకులు సుశీల, ఘంటసాల పాటలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం ముఖ్యఅతిథిగా పాల్గొని గాయనీ గాయకులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాయకులు అర్చన వేంకటేశ్వర్‌రావు, రమణి, శారద, రాధారాణి, శివకుమార్, శేఖరుడు, నాగరాజు, కృష్ణమూర్తి, ప్రముఖులు రఘురాం, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం



చిక్కడపల్లి: జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌడేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాయ గానసభలో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరింగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు ఎంఏ హమీద్, సుప్రియాచక్రవర్తి, వేణుగోపాలరావు, అపర్ణప్రసాద్, శేషబట్టార్ రజితాచార్య, మృదుల, లలితా రాజ్, రవికి పతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. విశిష్ట అతిథిగా కళాపోషకుడు వడ్లకొండ వెంకటరావు హాజరై వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సయ్యద్ జానీ బాషా, లంకాలక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

చిక్కడపల్లి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాట్లూరి పద్మజ అన్నారు. గురువారం చిక్కడపల్లిలోని నగరకేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథ్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఫార్మా కంపెనీలు తెచ్చి గిరిజనుల భూములు గుంజుకుంటారా?

- గిరిజనులను అన్యాయం చేయాలని చూస్తే సహించం
- భూసేకరణ చట్ట ప్రకారం భూమికి భూమి ఇవ్వాలి
- సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవనాయక్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యాసంజీవ నాయక్ హెచ్చరించారు. కొడంగల్‌లో గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి భూములను లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. గురువారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంజీవ నాయక్ మాట్లాడుతూ... ఫార్మా కంపెనీలు తెచ్చి గిరిజనుల భూములు గుంజుకుంటారా అని ప్రశ్నించారు. ఎక్కడ ఏ అభివృద్ధి జరిగినా, ఏ ప్రాజెక్టులు కట్టినా గిరిజనులే నిర్వాసితులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజ నిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలను పరిశీలించి గిరిజనులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

గిరిజనులపై కేసులు ఎత్తివేయాలి..

◆ 'నాపై దాడి చేయలేదు'అని కలెక్టర్ చెబుతుంటే అమాయకులైన గిరిజనులపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. బేషరతుగా వెంటనే గిరిజనులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు మాట్లాడుతూ... అత్యంత దుర్మార్గంగా పాలకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూమికి, భూమి, ఇల్లుకు ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్, నాగార్జున సాగర్ నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు రాంబాల్‌నాయక్, నాయకులు గణేష్‌నాయక్, భీమానాయక్, ప్రొ. శంకర్‌నాయక్, సంపత్, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న భూక్యాసంజీవ నాయక్

లగచర్ల రైతులపై నిర్బంధాన్ని ఆపేయాలి

ముషీరాబాద్: వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంతో పాటు పరిసర గ్రామాల రైతులు తమ భూముల్ని ఫార్మా కంపెనీలకు ఇచ్చేది లేదని ఆందోళనకు దిగిన నేపథ్యంలో వాళ్లను కుట్రదారులుగా పేర్కొంటూ అరెస్టులు చేస్తూ నిర్బంధాన్ని కొనసాగించడాన్ని సీపీఐఎంఎల్ న్యూ డెమాక్రసీ తీవ్రంగా ఖండించింది. అధికారులపై దాడులు చేశారనే పేరిట కొనసాగుతున్న నిర్బంధం అన్యాయమైందని తెలిపారు. అధికారులపై దాడులను తాము కూడా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఫార్మా కంపెనీలకు భూమిని ఇవ్వాలనే విధంగా రైతులపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం చాలా కాలంగా కొనసాగుతోందన్నారు. బలవంతపు భూసేకరణ, నిర్బంధాన్ని నిలిపి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కె.గోవర్ధన్, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి.అనురాధా తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు

కార్మిక కమిషనర్ కృష్ణ ఆదిత్యకు వీడ్కోలు

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని కార్మికశాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం రాత్రి కార్మిక కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. కృష్ణ ఆదిత్య ఇంటర్‌మీడియట్ బోర్డు డైరెక్టర్‌గా బదలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు ఆత్మీయ సత్కారం చేశారు. అదనపు కమిషనర్ డా. గంగాధర్, సంయుక్త కమిషనర్లు చంద్రశేఖరం, శ్యామ్‌సుందర్ జాజు, జిల్లా సంయుక్త కమిషనర్ సునీత, బోర్డు డిప్యూటీ సీఈవో డీసీఎల్ ప్రమోద్‌రెడ్డి, నీలమ్మ, విజితరెడ్డి పాల్గొన్నారు.


కార్మిక కమిషనర్ కృష్ణ ఆదిత్యకు వీడ్కోలు తెలుపుతున్న ఉద్యోగులు

ఆధ్య అదుర్స్

చిక్కడపల్లి: త్యాగరాయ గానసభలో బుధవారం రాత్రి బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ విక్కీ మాస్టర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి ఆధ్య తన నాట్యంతో అందరిని అలరించింది. చిన్నారి నాట్య ప్రదర్శన అందరిని మంత్రముగ్ధులను చేసింది.

